17 వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
11 జూన్ మంగళవారం, 2024 పేజీలు: 08

## ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌ను కలసిన మండల మైనార్టీ నాయకులు




ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం తెలుగుదేశం పార్టీ మైనా రిటీ నాయకులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను సోమవారం ప్రొద్దుటూరు లోని ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ త్వరలో శాసన సభ్యులుగా తను బాధ్యతలు చేపట్టి అన్ని గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రతి గ్రామ సమస్యలను పరిష్కరించి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల అభివృద్ధికి కృషి చేస్తానని, తన గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిద్ధారం ఖదిరుల్లా, కేకే బ్రదర్స్, మైనార్టీ నాయకులు, నాగ శివారెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కష్టాల్లో మల్లెపూల సాగు రైతులు

### తగు ముఖం పట్టిన ధరలు
### కాన గూడూరు కేంద్రంగా వివిధ ప్రాంతాలకు తరలింపు



రాజుపాళెం,మేజర్ న్యూస్: ఈ ప్రాంతంలో పండించే మల్లెపూలు ప్రసిద్ధిగాంచాయి ఈ పంట సాగునే జీవనాధారంగా చేసుకున్న రైతులకు రోజురోజుకు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి ప్రస్తుతం పెళ్లిళ్లు ఇతరత్రా శుభకార్యాలకు సీజన్ కాకపోవడంతో రైతులకు అనుకున్న ధరలు లభించడం లేదు మొక్కల నుంచి మల్లెపూలను వేరు చేసేందుకు ఖర్చు చేసిన కూలి ధరలు కూడా రావడంలేదని రైతులు వాపుతున్నారు కాన గూడూరు కేంద్రంగా వివిధ ప్రాంతాలకు ఈ పూలను తరలిస్తారు రాజుపాళెం మండలంలోని టంగుటూరు గ్రామం నుంచే కాకుండా దువ్వూరు మండలంలోని ఇడమడక,క్రిష్ణంపల్లె, బయనపల్లె, నారాయణ పల్లె నంద్యాల జిల్లాలోని చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామాల నుంచి రైతులు పూల మండికి ఈ పూలను తరలిస్తారు కానగూడూరు కేంద్రంగా కడప, రాయచోటి, తిరుపతి, ఆళ్లగడ్డ, నంద్యాల కర్నూలు ఆ ప్రాంతాలకు ఈ పూలను తరలిస్తారు 8లో

## ఎర్ర బంగారంపై దొంగల పడ్డారూ ....!

- రాత్రికి రాత్రి టన్నులకొద్ది జెసిబిల సాయంతో టిప్పర్ల ద్వారా తరలిపోతున్న వైనం
- బికేపల్లి గుట్టను సైతం చదును చేస్తున్న భూ కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, గత వైసిపి లీడర్లు కార్యకర్తలు
- గత మాజీ మంత్రుల ఎమ్మెల్యేల కనుసన్నల్లో ఈ తంతు జరుగుతున్నట్లు స్థానిక బాధిత ప్రజల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం
- కొత్త ప్రభుత్వ ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు మైన్స్ అధికారులు తరలిపోతున్న ఎర్ర బంగారంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎర్ర బంగారాన్ని తరలిపోకుండా చూడాలని వారు విజ్ఞప్తి

మదనపల్లె మేజర్‌న్యూస్ : మదనపల్లి వైయస్సార్ కాలనీ సమీపంలోని బండ క్రింద కమ్మపల్లి (బికేపల్లి) గుట్టలోని ఎర్ర బంగారం పై దొంగలు పడ్డారు. రాత్రికి రాత్రి జెసిపిల సాయంతో టన్నులకొద్ది ఎర్ర బంగారం టిప్పర్ల ద్వారా తరలిపోతుంది. వైయస్సార్ కాలనీ బికెపల్లి కి సంబంధించిన గుట్టను సైతం భూకబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిత్యం తవ్వుతూ ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఈ తంతు అంతా గత వైసిపి హయాంలో మాజీ మంత్రి ఎమ్మెల్యేల కనుసన్నల్లో జరుగుతోందని స్థానిక ప్రజలు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వీరి అండదండలతో వైసిపి నేతలు భూ కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ భూములను కబ్జా చేయడంతో పాటు బీకేపల్లి గుట్ట లోని ఎర్ర బంగారాన్ని తవ్వుతూ కోట్లాది రూపాయలు సంపాదించుకొని జేబులు నింపుకుంటూ లగ్జరీ జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఇదేమిటని స్థానికులు కానీ బాధిత ప్రజలు గాని వారిని ప్రశ్నిస్తే వారిపై దాడులు జరపడంతో పాటు వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇదంతా గత వైసిపి ప్రభుత్వం లో జరిగిన సంఘటనలు. ఏపీలో అఖండ మెజార్టీతో కూటమి ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా ఆయా జిల్లాల్లో కొంతవరకు భూకబ్జాల పర్వం తగ్గింది. ప్రధానంగా మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ అఖండ మెజార్టీతో గెలిచిన నేపథ్యంలో మొదటి విలేకరుల సమావేశంలోని ఎమ్మెల్యే షాజహాన్ భూకబ్జాదారులను రౌడీషీటర్ల, గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠాలను ఉక్కు పాదంతో మోపుతానని



మిగతా 3 లో

## జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలి
### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బాలకార్మికుల నిర్మూలనపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూల నకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిల్లలను కార్మికులుగా మార్చకుండా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని ఇందుకోసం అధికారులు హొటల్లు, పరిశ్రమలు, మెకానిక్ షాపులలో తరచూ తనిఖీలను నిర్వహిస్తూ బాలలను పనిలో పెట్టుకున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూన్ 1 నుండి 30వ తేది వరకు జిల్లాలో బాల కార్మికులను గుర్తించి వారిని రీహ్యాబిటేషన్ చేయుడంతో పాటు బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు మండల స్థాయి కమిటీలు నిర్వహించి హొటల్ లలో పరిశ్రమలలో తరచూ తనిఖీలు నిర్వహించాలన్నారు. హొటల్స్ లలో బాల కార్మికులు పని చేస్తున్నారో లేదో తనిఖీలు 4లో

## నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

### మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి వెల్లడి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : 2024-25 నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని మదనపల్లి మండలం ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం అయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడంపైన సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ తల్లి దండ్రులలో అవగాహన పెంచామన్నారు. మదనపల్లి పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యా సంవత్సరం నుండే ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్ ప్రారంభం అవుతోందన్నారు. ఇందులో ఎంపీసి,సిఈసి గ్రూపులు 80 సీట్లు ఉన్నట్లు వెల్లడించారు. అదేవిదంగా మండలంలో వంద స్కూల్స్ మునిసిపాలిటిలో 30 స్కూల్స్ ఉన్నాయిని,ఇందులో ఒకటి నుండి పదవ తరగతి వరకు 36 వేల మంది విద్యార్థులు చదువుకొనే అవకాశం

# ఒంటిమిట్ట జడ్పిటిసికి మా పార్టీ పోటీకి సిద్ధం

**అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటపాటి సుబ్బమ్మ**




సిద్ధవటం మేజర్‌న్యూస్ : రాజంపేట నియోజకవర్గంలో రాబోయే స్థానిక గా జరగబోవు జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్ లో అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున అభ్యర్థులు పోటీలో ఉంటారని త్వరలో జరగబోవు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎలక్షన్ కు మా పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు పోటీ చేస్తున్నామని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కోటపాటి సుబ్బమ్మ సోమవారం తమ పార్టీ కార్యాలయంలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ నూతన ప్రభుత్వానికి స్వాగతిస్తున్నామని రాజంపేట నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని ఆమె అన్నారు రాజంపేట జిల్లా కేంద్రం చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని ప్రజల నిర్ణయం మేరకు జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని తెలియజేశారు ప్రజా తీర్పు శిరసా వహిస్తూ నాటమి అంగీకరిస్తున్నామని రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ప్రజలు నిర్ణయించారని రాష్ట్రం అభివృద్ధి చెందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి



కడప సిటి మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా ఒకే తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ఉద్దే మద్దిలేటి కోరారు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న క్లైమ్స్ ను విడుదల చేయాలని అన్నారు దేశవ్యాప్తంగా ఒకే తరహాలో అమలు జరుగుతున్న మాదిరిగా మన రాష్ట్రంలో కూడా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కడప లేబర్ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ శైలజ కు ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి వినతి పత్రం ఇచ్చారు

# రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యేనా?

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాయచోటి-వేంపల్లె రోడ్డు విస్తరణ పనులు ఇకనైనా పూర్తయ్యేనా? అని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప జిల్లాలోని వేంపల్లె - రాయచోటి రోడ్డు ప్రధానమైన రోడ్డు అన్నారు. పులివెందుల నుంచి వేంపల్లె, రాయచోటి మీదుగా, అలాగే ప్రొద్దుటూరు నుంచి వేంపల్లె, రాయచోటి మీదుగా పీలేరు, తిరుపతి, చిత్తూరు, మదనపల్లి, బెంగళూరు పోవాలంటే ఈ రోడ్డు ప్రధానమైందన్నారు. 3 ఏళ్ల క్రితం రోడ్డు విస్తరణ పేరుతో పాత రోడ్డు, కల్వర్టులను త్రవ్వారని, కాంట్రాక్టర్ చనిపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో ఆ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు, డ్రైవర్లు భయపడిపోతున్నారని తెలిపారు. గర్భిణీ స్త్రీల పరిస్థితి మరి దారుణమని, మార్గమధ్యలోనే కాన్పు అయ్యే పరిస్థితి ఉందన్నారు. 1 గంట సమయానికి 2 గంటల సమయం పడుతోందన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో రోడ్లను నిర్లక్ష్యం చేసిందనడానికి ఈ రోడ్డు సరైన ఉదాహరణ అన్నారు. జగన్ పార్టీ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ రోడ్లను నిర్లక్ష్యం చేయడం కూడా ప్రధాన కారణమన్నారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్ల పరిస్థితిపై శ్రద్ధ పెట్టాలని, అలాగే వేంపల్లె-రాయచోటి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సాయి ప్రతాప్ నగర్‌కు నీటి సరఫరా చేయాలి : సిపిఐ, ఏఐటీయూసీ




కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: నగర పరిధిలోని 18 వ డివిజన్ లో ఉన్న సాయి ప్రతాప్ నగర్ కు మంచి నీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు జి వేణు గోపాల్, ఏఐటీయూసీ నాయకులు కే సి బాదుల్లాలు డిమాండ్ చేశారు సోమవారం టిడిపి ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్ కు త్రాగు నీరు లేక పోవడం విచార కరమన్నారు అనంతరం టిడిపి నాయకులు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మోహన్ బాబు,ఊటుకూరు మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు అయిందని చెప్పారు ఇక్కడ ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని గత రెండు సంవత్సరాలుగా మంచి నీటి సౌకర్యం కోసం అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని చెప్పారు ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి ఒక బోరు వేసి నీరు అందించాలని కోరారు ఇందులో ఎం బాలు,పి రామచంద్రారెడ్డి, లక్ష్మీ నారాయణ, నరసింహ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి వర్గంలోకి మూడో సారి అత్వాలే

**హర్షం వ్యక్తం చేసిన ఆర్పీఐ సౌత్ ఇండియన్ నాయకులు**



కడప ఎర్రముక్కపల్లె మేజర్‌న్యూస్: కేంద్రంలో మూడో సారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు , సోషల్ జస్టిస్ ఎంపవర్ మెంట్ శాఖ కేంద్ర మంత్రి గా పనిచేసిన రాం దాస్ అత్వాలేకు మళ్లీ మూడో సారి కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కడంతో ఆ పార్టీ సౌత్ ఇండియన్ జనరల్ సెక్రటరీ నాగ దాసరి అజయ్ ప్రసన్న, ఏపి రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వై రమేష్ బాబు లు సోమవారం హర్షం వ్యక్తంచేశారు ఆర్పీఐ జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా వెంకట స్వామి ఆదేశాల మేరకు నగరంలోని ఆ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడారు ఎన్ డి ఏ కూటమి లో భాగస్వామిగా ఉన్న అత్వాలే కేంద్ర మంత్రి గా గత 10 సంవత్సరాలు సేవలందించారని చెప్పారు జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో వెంకట స్వామి పర్యవేక్ష ణలో ఏపిలో తమ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఎన్ డి ఏ కూటమికి భేషరతుగా మద్దతు ఇవ్వడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అంబేద్కర్ ఆలోచనా పరుల ఓట్లు ఎన్ డి ఏ కు గంప గుత్తగా పడ్డాయని దీంతో కూటమి అభ్యర్థులు విజయం సాధించారని చెప్పారు తమ పార్టీ జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వెంకట స్వామి సలహాలు, సూచనలు మేరకు ఆయన ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తిరుగు లేని శక్తిగా ఆర్పీఐ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రవికుమార్,ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రటరీ గంగన పల్లె నరసింహ,కడప నగర అధ్యక్షుడు నాగ దాసరి గాంధీ తదితరులు పాల్గొన్నారు

# నిత్య కృషి వలుడు ప్రధాని మోడీ

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్**



వేంపల్లె, మేజర్‌న్యూస్: కేంద్రంలో మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్రమోడీ నిత్య కృషి వలుడని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కొనియాడారు. సోమవారం స్థానిక ప్రియాతోటలోని రామాలయంలో ఎన్డీఏ నేతలతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపికి సుదీర్ఘ పరిపాలన చేసేందుకు దేశ ప్రజలు అవకాశం కల్పించారన్నారు. అందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియ జేశారు. దశాబ్దాల తరబడి ఎన్నో సమస్యాత్మక సమస్యలను పరిష్కరించిన ఘనత మోడికి దక్కిందన్నారు. అలాగే 10 ఏళ్లుగా అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఎక్కడా, ఎలాంటి ఉగ్రవాద దాడులు జరగకుండా పటిష్టమైన రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. దేశ వ్యాప్తంగా 40 వేల కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు నిర్మించడం బిజెపితోనే సాధ్యమైందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రారెడ్డి, సునీల్, నామా చరణ్, వీరభద్ర, యుగంధర్, పవన్, శివ, సుబ్బయ్య, పాలకొండ్రాయుడు, రామ్మోహన్, మాధవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకటసుబ్బారావు జయంతి



వాల్మీకిపురం, మేజర్‌న్యూస్: ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జయంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభు చరణ్ మాట్లాడుతూ 1916 జూన్ 10న నల్గొండ దగ్గరలోని అన్నెపర్తి లో జన్మించారని 1962 చైనా యుద్ధ సమయంలో విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు పైడిమర్రి ప్రతిజ్ఞ రూపకల్పన చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిజ్ఞను ఆమోదించి మొదట 1963 వైజాగ్ లోని ఒక పాఠశాలలో ప్రతిజ్ఞ చేశారని, 1964లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రతిజ్ఞని ఆమోదించి 18 భాషల్లోకి అనువాదం చేయించారన్నారు. 1965 జనవరి 26న ప్రతిజ్ఞని జాతీయ ప్రతిజ్ఞగా అమలుపరచి ప్రతి పాఠ్య పుస్తకం మీద ఉండేలా, పాఠశాలలో ప్రతిజ్ఞ చేసేలా ఆమోదించారన్నారు. పైడిమర్రి తెలుగువాడు కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమా మంజుల, అధ్యాపకులు లోకనాథం, బాబాజాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై నియంత్రణపై ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం

## సబ్-యూనిట్ యూనిట్ అధికారి, టి నరసింహారెడ్డి

కలసపాడు మేజర్‌న్యూస్: సోమవారం కలసపాడు మండలం లో ఎగువ తమలపల్లె సచివాలయం పరిధిలో సింగరాయ పల్లె ఎస్సీ కాలనీ నందు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బంది కి ఆశా కార్యకర్తలకు మరియూ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని వైద్య అధికారి శైలజ మలేరియా సబ్ యూనిట్ అధికారి టీ నరసింహారెడ్డి నిర్వహించడం జరిగింది. అంటు వ్యాధులు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత,దోమలార్వా నియంత్రణ ఈకార్యక్రమం లొ మలేరియా,ఫైలేరియా డెంగ్యూ,చికెన్ గున్యా మెదడువాపు మొదలగు వ్యాదుల పై ప్రజలకు అవగాహన కల్పించారు.,ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరాలు మరియూ ఇంటి బయట డ్రైనేజీ కాలువలు పరిశుభ్రము గా పెట్టుకోవాలని నీరు నిల్వ లేకుండా ఎప్పటి కప్పుడు పారె విధముగా ఏర్పాటు చేసుకోవాలని చెత్త చేదారాలను డ్రైనేజి కాలువల్లో వేయ రాదనీ వైద్య అధికారి శైలజ, మలేరియా సబ్ యూనిట్ అధికారి టీ నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా ప్రజలకు తెలిపారు.వైద్య సిబ్బంది ఎంయల్ హెచ్ పీ లు, ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం, ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే, దోమ లార్వా సర్వే చేసి లార్వా వున్న తొట్లు స్లంపులు,ఓవర్ హెడ్ నీటిట్యాంకులు,నీటి డ్రమ్ములు,బానలు కుండలు,మొదలగు అన్ని శుభ్రం చేసుకోమని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని ప్రతి నీటి తోట్లపై మూతలు ఉండేవిధంగా అమర్చుకోవాలని,ప్రజలకు చెప్పాలని పేర్కొనడమైనది డ్రైనేజ్ లలో నీరు నిల్వ లేకుండా చూడమని చెప్పాలి దోమ లార్వా నియంత్ర ణ కు అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని సిబ్బందికి తెలిపారు.పరిసరాల పరిశుభ్ర తపట్ల ప్రజలను చైతన్య వంతులను చేయాలని ఆయన అన్నారు ప్రజల భాగస్వామ్యం తోనే దోమల నియంత్రణ చేయగలమని చలి జ్వరం, తలనొప్పి ఒళ్ళు నొప్పులు వున్న వారికి రక్తపు పూతలు తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం ప్రతి శనివారం పంపాలని తెలియ జేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వర్షాలు పడే సీసన్ మొదలయిందని ముఖ్యంగా ఈ నెల జూన్01 నుండి 30వరకు మలేరియా మాసోత్సవములు ఊరు ఊరున అన్ని గ్రామాలలో నిర్వహించి



ప్రజలకు దోమల పట్ల అవగాహన కల్పించి దోమలను నియంత్రించే విధానలను డెమోనిస్ట్రేషన్ చేసి దోమలు అభివృద్ధి అయ్యే కారణాలు చూపించాలని ప్రజలను మనము ఎక్కువ చైతన్యవంతులను చేస్తే అంత తొందరగా, ప్రజల భాగ స్వామ్యంతో దోమల ఎదుగుదలను నియంత్రించ వచ్చుని సబ్ యూనిట్ అధికారి టీ నరసింహారెడ్డి సిబ్బందిని ఆదేశించారు . ట్రాన్సమిషన్ సీజన్ ముఖ్యముగా జూన్ మాసము నుంచి నవంబర్ మాసము వరకు ఉంటుందని ఏక్కువ గా వర్షాలు ఈమాసల్లోనే పడతాయని వర్షపు నీరు ఎక్కడ పడితే అక్కడ ఎక్కువగా నిలువ ఉంటాయి కాబట్టి దోమలు ఎక్కువగా అభిరుద్ధి అయ్యే సమయం కావున సిబ్బంది అందరూ ఆశా కార్యకర్తలు అప్రమత్తంగావుండాలని వైద్య సిబ్బందిని ఎంయల్ హెచ్‌పీ3లను ఆశా కార్యకర్తలను సబ్ యూనిట్ అధికారి ఆదేశించారు ఆడ అనాఫిలిస్ ఇన్ఫెక్టెడ్ దోమ కుట్టినప్పుడు మలేరియా జ్వరం వస్తుందని ఆడ క్యూలెక్సు ఇన్ఫెక్టెడ్ దోమ కుట్టినప్పుడు ఫైలేరియా జ్వరం బోధకాలు వ్యాధి, మరియూ మెదడు వాపు జ్వరం వస్తుందని ఈ డీస్ ఈజిప్ట్ అనే ఆడ దోమ కుట్టితే డెంగ్యూ,చికెన్ గున్యా జ్వరం వస్తుంది అని, ప్రజలకు తెలియచేశారు, ఈ కార్యక్రమం లో ప్రజలచేత దోమల నియంత్రణ కోసము ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమం కు సిహెచ్‌ఓ దుర్గ ఏఎన్ఎం శాహిణి జయరాం రెడ్డి ఆశా కార్యకర్త లు మాబుబి మార్తమ్మ, సుమతి ప్రజలు పాల్గొన్నారు.

# ఆరు వర్గాలవారికి తప్పనిసరిగా బి.సి.జి. టీకా వేయించుకోవాలి



వాల్మీకిపురం, మేజర్‌న్యూస్: ఆ ఆరు వర్గాలవారు తప్పనిసరిగా టి.బి.వ్యాధి రాకుండా బి.సి.జి.టీకా వేసుకోవాలి అని క్షయ (టి.బి) వ్యాధి లేని భారతదేశం యొక్క లక్ష్య సాధన కొరకే వయోజన బి.సి.జి.టీకాలు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టినదని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ మరియు టి.బి.పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు సోమవారం మండలం లోని నగరి మడుగు పి.హెచ్.సి.పరిధి లోని జర్రావారి పల్లిలో పెద్దల బి.సి.జి.టీకా ప్రాముఖ్యత పై నగరి మడుగు వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో టీ.బి రాకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వయోజన బిసిజి టీకా టీ బి మరణాల తీవ్రతను నివారించడంలో బీసీజీ టీకా చాలా సురక్షితమైనదని, క్షయకు వ్యతిరేకంగా రోగనిరోధక శక్తిని మరింత పెంచడానికి మరియు పెద్దలలో టీ.బీ నుండి రక్షణ ఇవ్వడానికి ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకారి అని, ఎవరు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా వేసుకోవచ్చునని,60 సంవత్సరాలు పైబడ్డ వయసు, పొగపీల్చువారు, మధుమేహ వ్యాధి గ్రస్తులు (18 సం నుండి 60 సం లోపు), టి బి జబ్బుతో కోలుకున్న వారు, వారి కుటుంబ సభ్యులకు,18 కంటే వయస్సు కు తగ్గ బరువు ఉన్నవారు, వీరు టీకాకు అర్హులని తెలిపారు. అనంతరం గ్రామస్తులు తో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,టి.బి.పర్యవేక్షకులు నాగిరెడ్డి, ఎమ్.ఎల్.హెచ్.పి. మౌనిక, ఏ.ఎన్.ఎమ్. మల్లీశ్వరి, ఆశ కార్యకర్తలు ఆదిలక్ష్మి, శైలజ,104 వాహన సిబ్బంది, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సబ్సిడీని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి

## ఏడిఏకు డివైఎఫ్ఐ వినతి

బద్వేలు మేజర్ న్యూస్: సబ్సిడీ విత్తనాలను వెంటనే రైతులకు అందించి ఆదుకోవాలిడివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ బద్వేలు పట్టణంలో కల్తీ ఎరువులను కల్తీ విత్తనాలను అందిస్తున్నటువంటి ఎరువుల అంగళ్లపై దాడి చేసి వాటి హరికట్టాలని సకాలంలో సబ్సిడీని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని డిమాండ్ చేశారు సోమవారం ఉదయం అగ్రికల్చర్ ఆఫీసర్ ఏడిఏ నాగరాజుకు బద్వేలు పట్టణ కమిటీ రూరల్ కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాల నుండి భూసార పరీక్షలు సేకరించినారు వాటి యొక్క ఫలితాలను ఇప్పటివరకు ప్రకటించలేదు దీని కారణంగా బద్వేలు నియోజకవర్గంలో వ్యవసాయంపై ఆధారపడి ఉన్న రైతులు తీవ్రమైన నష్టాలకు గుంవుతున్నారు వెంటనే ఫలితాలను ప్రకటించి రైతుల అభివృద్ధికి సహకరిస్తారని కోరుచున్నాము నకిలీ విత్తనాలు అత్యధికంగా బద్వేలు ప్రాంతంలో విక్రయిస్తున్న ఫెస్టిలేజర్స్ పై తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలను నకిలీ ఎరువులను మరియు నకిలీ రసాయన ఎరువులను గుర్తించి కల్తీ పురుగుల మందులను హరికట్టాలని బద్వేలు ప్రాంతంలో నీ రైతంగానికి సహాయ పడుదురని బద్వేల్ వ్యవసాయ అధికారిని కోరుచున్నాము అతి తక్కువలో వ్యవసాయ పనిముట్లు అందించాలి సకాలంలో భూమి యొక్క సారమును పెంచు జిప్సం జింక్



దాతువుల లోపాన్ని నివారించే ప్రభుత్వ సబ్సిడీతో అందించు జిప్సంను వెంటనే తెప్పించి బద్వేలు ప్రాంత రైతులను వారి యొక్క అభివృద్ధిని పెంపొందిస్తురని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్,షరీఫ్,గంగనపల్లి నాగార్జున,రూరల్ కార్యదర్శి యు.బాల గురవయ్య,ఉపాధ్యక్షులు యువరాజ్,ఆంజనేయులు, ట్రెజరర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు

వేంపల్లె మేజర్‌న్యూస్: తెలుగు చలనచిత్ర నట సింహం నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. సోమవారం టిడిపి యువత చైతన్య, యాసిన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకలకు టిడిపి సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి లు హాజరై మాట్లాడారు. నందమూరి బాలకృష్ణ ఒక వైపు నటనలో మరోవైపు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అభిమానులు, ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్నట్లు వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు తగ్గ తనయుడిగా గొప్ప పేరు ప్రతిష్టలు కైవసం చేసుకున్నారని కొనియాడారు. తన తల్లి జ్ఞాపకార్థం హైదరాబాద్ నందు బసవతారకం పేరిట క్యాన్సర్ హాస్పిటల్ నిర్వహిస్తూ ఎంతోమంది పేద ప్రజలకు అండగా నిలుస్తున్న బాలకృష్ణ, ఇలాంటి పుట్టిన రోజు మరిన్నీ చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అల్లాబ



కష్, రామగంగిరెడ్డి, నాగభూషణం, ఇలియాస్, షరీఫ్, పాపిరెడ్డి, ఫయాజ్, మస్తాన్, సుబ్బరాయుడు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర బంగారంపై దొంగల పడ్డారూ ....!

మొదటి పేజీ తరువాయి

చాలెంజ్ చేసిన విషయం అందరికీ విధితమే. అయితే ఎమ్మెల్యే షాజహాన్ ఘటన సంచలనాత్మక వ్యాఖ్యలతో ఎమ్మెల్యే షాజహాన్ దెబ్బకు ఒకపక్క భూ కబ్జాదారులు మరోపక్క రౌడీషీటర్ల ఇంకోపక్క గంజాయి స్మగ్లర్ల కు బిక్కుబిక్కుమంటూ పరుగులు తీస్తున్నారు. కొంతమంది అయితే ఏకంగా వారి సొంత గ్రామాలకు తరలిపోయేందుకు పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే మరి కొంతమంది పగలంతా నిశ్శబ్దంగా ఉంటూ రాత్రి వేళల్లో వారి పనితనం చూపెడుతున్నట్లు స్థానిక బాధిత ప్రజల నుంచి వినిపిస్తున్న సమాచారం. మరోపక్క రాత్రి వేళల్లో బికెపల్లి గుట్టలోని ఎర్ర బంగారాన్ని జెసిబిల సాయంతో ఇష్ట రాజ్యాంగ గుట్టను తవ్వుతూ ఎర్ర మట్టిని తరలిస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే షాజహాన్ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వ అధికారులను ప్రధానంగా మైన్స్ ఉన్నత అధికారులకు తగు ఆదేశాలిచ్చి బికెపల్లి గుట్టలోని ఎర్ర బంగారాన్ని రాత్రి వేళల్లో జెసిబిల సాయంతో తవ్వుతున్న భూ కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై ప్రత్యేక నిగా పెట్టి వారి పని పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు బాధితులు ఎమ్మెల్యే షాజహాన్ కు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా ఎమ్మెల్యే షాజహాన్ ఇప్పటికే ప్రత్యేక దృష్టి పెట్టారని, మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధిని రాకెట్ వేగంతో అభివృద్ధి చేయడంతో పాటు మరోపక్క మదనపల్లి నియోజకవర్గ పరిధిలోని భూకబ్జాదారులు రౌడీషీటర్లు గంజాయి స్మగ్లర్ల పై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఉక్కు పాదంతో అణిచివేయునట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు వారిని సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు తనవంతు కృషి చేస్తూ వారి అభివృద్ధి కోసం సైనికుల పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన మాటల్లోనే తెలుస్తుంది. ఎమ్మెల్యే షాజహాన్ హయాంలో మదనపల్లి నియోజకవర్గం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఎదగాలని, తిరిగి ఆయనే మదనపల్లికి తిరిగి ఎమ్మెల్యే అవుతారని నియోజకవర్గ ప్రజలు యువతీ యువకులు తెలుగు తమ్ముళ్లు జనసైనికులు ప్రధానంగా కూటమి నేతలు కార్యకర్తలు మహిళా నేతల నుంచి వినిపిస్తున్న విశ్వసనీయ సమాచారం.

# చిన్నపాటి వర్షానికి జలమయమవుతున్న బద్వేలు మున్సిపాలిటీ



బద్వేలు మేజర్‌న్యూస్: పట్టణంలోని డ్రైనేజీ పై ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులకు సూచన చేసిన- సిపిఐ శ్రేణులు బద్వేలు పట్టణం మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురైన కల్వర్టులు కాలువలు వంకలు మోరీలను తొలగించాలి-సిపిఐ డిమాండ్.వంకలు వాగులు మోరీలు ఆక్రమునకు గురి కావడం వల్ల చిన్నపాటి వర్షానికి జలమయం అవుతున్న బద్వేలు పట్టణం బద్వేలు మున్సిపాలిటీ డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బద్వేల్ మున్సిపాలిటీ కమిషనర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బద్వేలు పట్టణ కార్యదర్శి పెద్దుళ్ళపల్లి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగె వెంకటరమణ మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని వాగులు వంకలు,కల్వర్టులు మోరీలు సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల వర్షపు నీరు రోడ్ల మీదికి రావడంతో డ్రైనేజీ కాలువలు పూడి పోవడంతో చిన్నపాటి వర్షానికే బద్వేలు మున్సిపాలిటీ జలమయం అవుతుందని తక్షణం ఆక్రమనలు తొలగించాలని వారు డిమాండ్ చేశారు బద్వేలు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల నీరు నిలువ ఉండడం జరుగుతుందని దీనివల్ల కలుషిత వ్యాధులు సంభవిస్తాయని అందుకు ముందస్తుగా డ్రైనేజీ వ్యవస్థ మీద దృష్టి పెట్టి డ్రైనేజీ కాలువలు పూడిక తీసే పనులు ప్రారంభించాలని కలుషిత వ్యాధులకు ప్రజలు గురికాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు వారు సూచన చేశారు అదేవిధంగా పట్టణంలో సి.సి.రోడ్లు వేశారు దానికి ఇరువైపులా మట్టి తోలడం కాంట్రాక్టర్లు మరిచారని అందువల్ల వాహనదారులు వీధులలో చిన్న పిల్లలు కింద పడిపోవడం లాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణం సీసీ రోడ్లు వేసిన చోట ఇరువైపులా మట్టితోలాలని వారు డిమాండ్ చేశారు అందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ తక్షణమే డ్రైనేజీ వ్యవస్థ మీద దృష్టి పెడతామని ఆక్రమణలు తొలగిస్తామని సిసి రోడ్లకు ఇరువైపుల మట్టి తోలిచ్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మునగల సుబ్బరాయుడు రవణ,రాజకుమార్ మోహన్ రెడ్డి,భాష,రామ సుబ్బారెడ్డి,వెంకటేష్ నవీన్,మధు,ఓబులపతి, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలి

### జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూనిజాయితీ , నిస్వార్థ పరుడు అయిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రొద్దుటూరు గత ప్రభుత్వం పాలకులు చేసిన తప్పుల వలన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారు అయిందని మునిసిపల్ నిధులు దుర్వినియోగం చేసి ప్రొద్దుటూరును అస్తవ్యస్తంగా తయారు చేశారన్నారు. ప్రస్తుతం అభివృద్ధి చెందాలంటే నిజాయితీ పరుడు అయిన వరద రాజుల రెడ్డి గెలిపిస్తే ప్రొద్దుటూరు అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని గ్రహించి భారీ మెజారిటీతో గెలిపించారు.జనసేన పార్టీ తరుపున ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలిపారు. ఆయనకి మంత్రి పదవి కేటాయిస్తే జిల్లా మొత్తం అభివృద్ధి చెందుందన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సైనికులు లక్ష్మి నారాయణ, మహామద్ గౌస్, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, టి.డి. పి బి.సి నాయకుడు వెంకట కృష్ణ యాదవ్, రవి, చిలకల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన సిద్ధవటం ఎగువపేట వద్ద సోమవారం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఘనంగా జన్మదిన వేడుకలు కూటమినేతలు ఘనంగా జరిపారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి రావడానికి ఎమ్మెల్యే బాలకృష్ణ వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని పోయిన ఘనత ఆయనకే దక్కుతుందని హిందూపురం ప్రజలు నందమూరి కుటుంబానికి ఎప్పుడూ ఆదరిస్తూ ఉంటారని ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నేతల పాల్గొన్నారు

## కాబోయే మంత్రిని కలిసిన చంద్రన్న దండు జిల్లా అధ్యక్షుడు



యర్రగుంట్ల మేజర్‌న్యూస్: మొన్నజరిగిన కూటమి అభ్యర్థులు భారీ సంఖ్యలో గెలవడం అందరికీ తెలిసిన విషయమే. వారి అభిమాన నాయకులను కలవడం పరిపాటి అలానే మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ను వైఎస్ఆర్ జిల్లా చంద్ర దండు జిల్లా అధ్యక్షుడు పులికొండ కాబోయే మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.లోకేష్ ఆయన్ను అభినందిస్తూ జమ్మలమడుగు నియోజకవర్గం కూటమి అభ్యర్థి గెలుపుకు ప్రతి తెలుగుదేశం కార్యకర్త జనసేన కార్యకర్తలు బిజెపి బలపరిచిన అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి గెలుపుకు పాటుపడిన ప్రతి ఒక్కరికి అభినందించారు.పులికొండ మాట్లాడుతూ ఇన్ని రోజులు నిరీక్షణకు ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్తలకు మంచి రోజులు వచ్చాయని, అందరికీ అందుబాటులో ఉండి కార్యకర్తలకు అండగా ఉండాలని తెలిపారన్నారు.

## నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

### మొదటి పేజీ తరువాయి

ఉందని చెప్పారు.మదనపల్లిలో వంద వరకు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు.ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి రావడం జరిగిందని గుర్తు చేశారు.

## జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### మొదటి పేజీ తరువాయి



నిర్వహించి రిపోర్టు ఇవ్వాలన్నారు. చిన్న, చిన్న ఫ్యాక్టరీలు, గ్రైనైట్స్ తయారీ, ఇటుకుల బట్టీ తయారీలో బాల కార్మికులు ఉంటే వెంటనే సంబందిత యాజమాన్యం పై కేసులు నమోదు చేయించాలన్నారు. బడి మానేసి పనులకు వెళుతున్న పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం చేపట్టాలని విద్యా శాఖదికారులను కలెక్టర్ ఆదేశించారు. 1 నుంచి 18 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలందరూ పాఠశాలల్లో ఉండే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. అన్నమయ్య జిల్లాలో బాల కార్మికుల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాల కార్మికుల నిర్మూలనపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ ఆఫీసర్ రంగరాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, విద్యాశాఖ అధికారులు, ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ని కలిసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్



నందలూరు మేజర్‌న్యూస్: సోమవారం ఉండవల్లి తన నివాసంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారని అన్నారు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులకు ప్రభుత్వానికి మధ్య వారధిలో ఉండాలని లోకేష్ అన్నారని అన్నారు.

## అధైర్యపడకండి కార్యకర్తలకు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే కొరముట్ల




రైల్వేకోడూరు. మేజర్‌న్యూస్: ఎన్నికలలో ఓటమి చెందినందుకు కార్యకర్తలు అధైర్య పడవద్దని వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. వైసీపీ కార్యాలయంలో కార్యకర్తలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకుంటామని తమ ప్రభుత్వంలో గత ఐదేళ్లు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి వద్దకే చేర్చామని అన్నారు. ఇటీవల తాము చేపట్టిన అభివృద్ధి పనులను ఎన్ డి ఏ ప్రభుత్వం కొనసాగించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు స్వేచ్ఛని ఇవ్వాలని ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కొత్త ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల వరకే రాజకీయాలని అనంతరం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంజం సుకుమార్రెడ్డి,వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, జడ్పిటిసి రత్నమ్మ,సుధాకర్ రాజు, సర్పంచులు దార్ల చంద్రశేఖర్ హరికృష్ణ రెడ్డి, రామకృష్ణ, సుబ్రమణ్యంరాజు,గోపి,కవితచెంగల్ రెడ్డి రమణారెడ్డి,ఆకేపాటి రగారెడ్డి, రవీంద్రా రెడ్డి మల్లి,సిహెచ్ రమేష్, నాగరాజా, ఎం శివయ్య,అబ్దుల్ సలాం,డి రాజారెడ్డి,శ్రీనివాసులురెడ్డి, కొత్తపల్లి రాజా,రాజేశ్వరి,అరుణ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలతో గర్భిణీ ఆత్మహత్యాయత్నం



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : ఇంట్లో ఆర్థిక సమస్యలు అధికమై జీవితం పై విరక్తి చెందిన ఓ గర్భిణీ ఇల్లాలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సోమవారం రామసముద్రం మండలంలో చోటు చేసుకున్న ఘటనపై బాధితురాలు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని తిరుమల రెడ్డి గారి పల్లెకు చెందిన ఏ వెంకటరమణకు రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు కాళ్లు చేతులు విరిగి రాడ్లు వేయించుకుని ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. కూలి పనులు కూడా చేయలేకపోవడంతో భర్త ఇంటికే పరిమితమయ్యాడు. అప్పటికే ఇద్దరు పిల్లలు ఆరు నెలల గర్భంతో ఉన్న సుధారాణి (27), పిల్లల ఆలనా పాలనా చూడడం ఇల్లు కడవడం కష్టంగా మారడంతో జీవితం పై విరక్తి చెందింది. భర్త బయటకు వెళ్లడంతో ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించి బాధితురాలని చికిత్స కోసం వెంటనే 108 లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించారు. అయినా ఆమె ఆరోగ్యం కుదుట పడలేదని డాక్టర్లు తెలిపారు. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉంది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ ను విడుదల చేయాలని. దేశవ్యాప్తంగా ఒకే తరహాలో అమలు జరుగుతున్న మాదిరిగా మన రాష్ట్రంలో కూడా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ప్రొద్దుటూరు ఏరియా లేబర్ ఆఫీసు నందు ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన ఏఐటీయూసీ అనుబంధ సంస్థ స్థానిక ఏరియా సమితి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం పొద్దుటూరు ఏరియా సమితి ఉపాధ్యక్షులు పి శేషారెడ్డి సహాయ కార్యదర్శులు ఎం సత్యరాజు ఎల్ సుదర్శన్ ప్రొద్దుటూరు ఏరియా ప్రధాన కార్యదర్శి పూసల చిన్న ఓబన్న (యేసోభ్)మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం 2006 సంవత్సరంలో సంక్షేమ బోర్డు ప్రారంభమై 2019 తరువాత గత ప్రభుత్వం సంక్షేమ బోర్డులు నిర్వీర్యం చేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్లో కూటమి తరపున మేనిఫెస్టోలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని పెట్టడం జరిగినందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లేబర్ డిపార్టుమెంటులో సంక్షేమ కార్డులు పొందిన 22లక్షల మంది కార్మికులే కాకుండా కార్డులు పొందని కార్మికులు సుమారు 30లక్షల మంది విరిసి 50 లక్షల మంది వున్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకొనుటకు తగు చర్యలు త్వరితగతిన చేపట్టవలసినదిగా సంక్షేమ బోర్డులో అమలుపరిచిన లబ్ది వివరములు పని చేయు ప్రదేశములలో కార్మికులు ప్రమాదములు వలన మరణించిన వారికి లేక సహజ మరణం చెందిన లేదా ప్రమాదం వలన శాశ్వత అంగవైకల్యం లేదా పాక్షికంగా అంగవైకల్యం కలిగిన కార్మికులు లేదా వారి కుటుంబ సభ్యులకు ఇచ్చే పారితోషికములతో పాటు భార్య లేదా కుమార్తెలకు సంబంధించిన రెండు కాన్పులకు ఇచ్చే పారితోషికములు మరియు కార్మికుల పిల్లలకు ఇచ్చే కాలర్షిప్లు నిలిపివేసి ఉన్నారు, కనుక రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికులు ఆర్థికముగా ఇబ్బందులు ఎదుర్కొంటూ వీధుల పాలయ్యారు , కార్మిక సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేసి పెండింగులో ఉన్న 40 వేల క్లైములు వెంటనే పరిష్కరించి ఆ తర్వాత క్లైములకు కూడా నిధులు మంజూరు చేసి, సంక్షేమ బోర్డును కాపాడి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాని కోరారు.



# ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: హిందూపురం ఎమ్మెల్యే సినీ హీరో నందమూరి బాలకృష్ణ 64వ జన్మదినం సందర్భంగా పులివెందుల పట్టణం లోని కచేరి రోడ్ లో ఉన్న శ్రీ వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో నందమూరి బాలకృష్ణ టౌన్ వైడ్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షుడు బి. శ్రీనివాస్, అధ్యక్షుడు ఎం. మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆశ్రమం లోని అంధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో గాని రాజకీయాల్లో గాని చరిత్ర తిరగరాయాలంటే అది ఒక నందమూరి కుటుంబానికే సాధ్యమని ఆయన ఇటువంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింహాద్రి పురం షరీఫ్, భాస్కర్, విశ్వ, నరసింహులు, భద్రయ్య, శ్రీను, కిరణ్, ఆకుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కరించరా?



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లె మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ వద్ద ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షం పడిన రోడ్డు చెరువును తలపిస్తోంది. ఎన్ని పర్యాయాలు వార్తా కథనాలు వచ్చిన అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదు.తూతూ చర్యలు తీసుకోవడం తప్ప శాశ్వత పరిష్కారం కోసం కృషి చేసిన దాఖలాలు మాత్రం శూన్యంగానే కనిపిస్తు న్నాయి. సమస్యను పరిష్కారం చేయాల్సిన అధికారులు మాత్రం ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారు. పన్నుల కోసం ఇల్లిల్లు తిరిగి వేధించి పీడించి వసూలు చేసే అధికారులు, రహదారిపై నీటి గుంటను తొలగించేందుకు శాశ్వత పరిష్కారం కోసం మాత్రం కృషి చేయడంలో విఫలమవుతున్నారు. సుండుపల్లె పంచాయతీ అధికారులు ఆర్ అండ్ బి వారిని తప్పు పడుతున్నారు. సమస్య ఎవరి వైపు ఉన్న ఇబ్బంది పడుతోంది మాత్రం సామాన్య ప్రజలే అన్నది ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని పలువురు వాపోతున్నారు.

# అట్టహాసంగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 317 ఈ-టీమ్ ఉత్సవ్

## జోన్ చైర్ పర్సన్‌గా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ప్రమాణం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : కర్ణాటక రాష్ట్రం,బెంగళూరు నగరం నందు రెండు రోజులు పాటు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 317 ఈ–టీమ్ ఉత్సవ్ జరిగింది.ఇందులో భాగంగా 8 మరియు 9వ తేదీలలో విఆర్ఆర్ కన్వెన్షన్ సెంటర్ బెంగళూరు నందు జరిగిన కార్యక్రమంలో మదనపల్లికు చెందిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి జోన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ తనకు రెండు సంవత్సరాలు మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.దీంతో ప్రస్తుతం జోన్ – 1 పరిధిలోని క్లబ్స్‌ను మరింత విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి వీలుగా జోన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టినట్లు వెల్లడించారు. తన పరిధిలో గల లయన్స్ క్లబ్స్ సేవలను ప్రజలకు చేరువ చేసి,అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.అలాగే అన్ని క్లబ్స్ పర్మనెంట్ ప్రాజెక్టులు చేపట్టే విధంగా కృషి చేస్తామని చెప్పారు.లయన్స్ క్లబ్ సేవలను సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో అన్ని విధాల సహాయ,సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# జనసేన పార్టీ గెలుపునకు దాసరి రాము కృషి ఎనలేనిది!

## టిడిపి లీడర్ కొంకుల రాంబాబు



బద్వేలు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాల్లో గెలుపు సాధించడంలో ఐదు రాష్ట్రాల బలిజ సేవా సంఘం నాయకులు దాసరి రాము కృషి ఎనలేనిది అని బద్వేల్ టిడిపి సీనియర్ నాయకులు కొంకుల రాంబాబు అన్నారు. రాష్ట్రంలో బలిజల సంక్షేమం కోసం వారు ఎంతో కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా వారు గుంటూరులోని ఆయన నివాసానికి,మర్యాదపూర్వకంగా వెళ్లి తమ శుభాకాంక్షలు తెలియ జేశారు. శాలువా, పూలమాలను వారు బహుకరించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కొంకుల వెంకటరమణ,నాని తదితరులు పాల్గొన్నారు.

### విషం తాగి వివాహిత ఆత్మహత్యాయత్నం

నిమ్మనపల్లె మేజర్ న్యూస్: కుటుంబ సమస్యలతో ఓ వివాహిత విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు నిమ్మనపల్లె ఎస్సై లోకేశ్ రెడ్డి తెలిపారు. మండలంలోని రాచవేటివారిపల్లె పంచాయతీ, గొల్లపల్లెకు చెందిన అశ్విని (23) ఇంట్లో సమస్యల కారణంగా పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు ఆమెను చికిత్స కోసం వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు వైద్యం అందించడంతో ఆమె కోలుకుంటుంది.

# వెలుగు సంస్థలో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## - వృద్దులు,చిన్నారులకు పండ్లు పంపిణీ - బాలయ్య సీనియర్ అభిమానులకు ఘనసన్మానం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లె పట్టణం,అమ్మ చెరువుమిట్ట వద్ద గల వెలుగు ప్రత్యేక పాఠశాల,వృద్ధాశ్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే, తెలుగు చలన చిత్ర పరిశ్రమ అగ్ర కథానాయకులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం వెలుగు వృద్ధాశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం పట్టణ అధ్యక్షులు యర్రబల్లి వెంకట రమణ రెడ్డి,గౌరవ అధ్యక్షులు,రాష్ట్ర చేనేత విభాగం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,కార్యదర్శి ప్రభాకర్,ముఖ్యఅతిథులుగా రామ్మూర్తి నాయుడు,డ్యాన్స్ రెడ్డెన్న,మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు,వేమయ్యలు హాజరయ్యారు. యువరత్న,హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే వృద్ధులకు పండ్లు పంచిపెట్టారు.బాలయ్య బాబు సీనియర్ అభిమానులకు శాలువలు,పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా యర్రబల్లి వెంకట రమణా రెడ్డి,బొమ్మిశెట్టి పురుషోత్తం లు మాట్లాడుతూ తమ అభిమాన కథా నాయకుడు,శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను అభిమానులతో కలసి ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.తెలుగు చలన చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయకుడిగా, శాసనసభ్యుడిగా నిరంతరం ప్రజాసేవకి పునరంకితమవుతున్న అభిమాన నాయకుడు మరెన్నో జన్మదినోత్సవాలను జరుపు కోవాలని శ్రీవారిని వేడు కున్నారు.తండ్రికి తగిన తన యుడుగా,బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా ఎంతో మందికి ఉచిత వైద్య సేవలు అందించిన ఘనత ఆయనకే ఉందన్నారు.అనంతరం డాన్స్ రెడ్డెన్న, ప్రభాకరలు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు.శ్రీవారి ఆశీస్సులతో నందమూరి బాలకృష్ణ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదినోత్సవాలను జరుపు కోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వెలుగు సంస్థ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి,హెూటల్ శంకర,దాము,వేల్పుల వెంకటేష్, ముదిమడుగు రామమూర్తి,శ్రీరాములు,ఇడ్లి రాజు,రామ సుబ్బయ్య, పి.రమేష్, రామకృష్ణ, ఎన్టిఆర్ ఫ్యాన్స్ టెంపర్ రాజేష్, శ్రీనాథ్, బాలయ్య అభిమానులు, వెలుగు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్ణాటక బీర్లు విక్రయిస్తున్న మహిళ అరెస్ట్



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : కర్ణాటక బీర్లు అమ్ముతున్న మహిళను అరెస్టు చేసినట్లు మదనపల్లె ఎస్ఈబి సిఐ రమేష్ రెడ్డి తెలిపారు. సీఐ కథనం మేరకు.. కురబలకోట మండలం, అప్పినాయుని పల్లెకు చెందిన బి. మల్లీశ్వరి (35) గ్రామస్తులకు బీర్లు అమ్ముతుండగా దాడులు జరిపి 9 బీర్లు సీజ్ చేశామన్నారు. పట్టుబడిన నిందితు రాలిని మదనపల్లె సెబ్ పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు..

# స్కూటర్ ఢీకొని యువకునికి తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్. మేజర్‌న్యూస్ : కలిచర్ల వద్ద స్కూటర్ ఢీకొని ఓ యువకుడు తీవ్రంగా గాయపడినట్లు పెద్దమండెం ఎస్సై చెన్నకేశవులు తెలిపారు. మండలంలోని కల్చర్ల గ్రామం వడ్డిపల్లికి చెందిన రెడ్డప్ప (26), సొంత పనిపై బైకులో పెద్దమండెంకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి బైకులో ఇంటికి వస్తుండగా, మార్గమధ్యంలోని కలిచర్ల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న మరో బైకు రెడ్డెప్ప ప్రయాణిస్తున్న బైకును ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని 108 సిబ్బంది చికిత్స కోసం మదనపల్లికి తరలించి వైద్యం అందించారని తెలిపారు.

# మార్కెట్ పేరు మారుస్తారా.. మమ్మల్ని మార్చమంటారా

## టీడీపి నాయకులు మధుసూదన్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డులో ఉన్న కూరగాయల మార్కెట్ పేరును పది రోజుల్లో కచ్చితంగా మార్చాలని టీడీపి నాయకులు తూగుట్ల మధు సూదన్ రెడ్డి పేర్కొన్నారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ గతంలో కూరగాయల మార్కెట్‌కు రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్ అని పేరు ఉండేదని అయితే దానిని వైయస్సార్ కూరగాయల మార్కెట్‌గా వైసీపీ నాయకులు పేరు మార్చారన్నారు. దీనిపై గతంలో ధర్నాలు ర్యాలీలు కూడా చేయడం జరిగిందని అప్పుడు అధికారులు కచ్చితంగా మారుస్తామని చెప్పడం జరిగిందన్నారు. కానీ కూరగాయల మార్కె ట్ పేరును వైయస్సార్ మార్కెట్ గా అలాగే కొనసాగించడం జరిగిందని పది రోజుల్లో పులివెందుల మున్సిపల్ అధికారులు, కౌన్సిల్‌లో చర్చించుకుని ఖచ్చితంగా మార్చాలని ఆయన పేర్కొన్నారు. లేనిపక్షంలో కూరగాయల మార్కెట్ పేరును రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్‌గా తాము మారుస్తామని హెచ్చరించారు. ప్రజాభిప్రాయం మేరకు పేర్లు ఉండాలి కానీ వ్యక్తుల పేర్లు కాదని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొంతమంది పులివెందుల మున్సిపాలిటీ లోని నాయకులు వారి స్వార్థ ప్రయోజనాలకు వారి అధిష్టానం మెప్పుకోసం రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్ ను వైయస్సార్ కూరగాయల మార్కెట్ గా మార్చారని పేర్కొన్నారు. గతంలో ఈ కూరగాయల ఈ మార్కెట్ ఎంతో ప్రాచుర్యం పొందిందని వైకాపా నాయకులు వారికి ఇష్టం వచ్చిన రీతిలో పేర్లను మార్చుకుంటూ పోయారని ఇకపై అలాంటివి చెల్లు బాటు కావని తెలిపారు.

# హ్యాట్రిక్ సాధించిన మిథున్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ గత నెల 13వ తేదీన జరిగిన ఎంపీ ఎమ్మెల్యేల ఎన్నికలలో రాజంపేట సెగ్మెంట్ నుండి వైసీపీ అభ్యర్థి ఫ్యాన్ గుర్తుపై పోటీ చేసిన పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి 76071 ఓట్ల మెజారిటీతో ముచ్చటగా మూడో సారి గెలిచారు. ఇతనిపై పోటీ చేసిన బిజెపి అభ్యర్థి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి కమలం గుర్తు పై పోటీ చేసి ఓటమి పలు అయ్యారు. మిథున్ రెడ్డి కు 64 4844 ఓట్లు రాగా కిరణ్ కుమార్ రెడ్డి కు 568773 ఓట్లు వచ్చాయి. కిరణ్‌కుమార్ రెడ్డి మూడు సంవత్సరాల పాటు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాష్ట్రంలో అతనికి అందరూ తెలిసిన వారే అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేశారు రాష్ట్రం రెండు చీలిక లు అయిన తర్వాత చిత్రంలో మన రాష్ట్రంలో చెప్పులు గుర్తుపై 2014లో అన్ని స్థానాలలో పోటీ చేసి ఓటమి పొందారు ఎన్నికల తర్వాత ఆయన హైదరాబాద్ వెళ్ళిపోయారు. పది సంవత్సరాలలో అతను స్వగ్రామ మైన పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం నగిరి పల్లెకు వచ్చి పోతూ ఉండే వారు. గత నెలలో హైదరాబాద్ నుండి వచ్చి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పొందారు. అయితే మిథున్ రెడ్డి మాత్రం 10 సంవత్స రాలుగా రాజంపేట సెగ్మెంట్‌లోని ఏడు నియోజక వర్గాలలో ఉంటూ అభివృద్ధి పనులు చేయించడంతో ఓటర్లు మిథున్ రెడ్డిని గుర్తుపెట్టుకున్నారు. అన్ని నియోజక వర్గాలలో శాసనసభ్యుల ద్వారా అభివృద్ధి పనులు చేశారు 2014లో జరిగిన ఎన్నికలలో ఆయన గెలిచారు ఇతనిపై పోటీ చేసిన టిడిపి అభ్యర్థి ఓటమి పొందారు 2019లో జరిగిన ఎన్నికలలో ఆయన 262676 ఓట్ల మెజారిటీతో గెలిచారు. అతనిపై పోటీ చేసిన టిడిపి అభ్యర్థి డికే సత్యప్రభ ఓటమి పొందారు.

# తెల్లపాడు బేతేలు చర్చి11వ వార్షికోత్సవ వేడుకలు

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామంలోని బెతేలు ప్రార్థనా మందిరం నందు 11 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం బేతెలు చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు, సండే స్కూల్ విద్యార్థుల ఆటలు పాటలతో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్య క్రమం లో బేతెలు ప్రార్దనా మందిర కమిటీ చైర్మన్ ఒద్దెపోగుఏసయ్య,ఉపాధ్యక్షుడు, టీ నాగయ్య, జనరల్ సెక్రటరీ యోహాను,,సభ్యులు కొండేపోగుప్రసాదు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సండే స్కూల్ పిల్లలకు యువతీ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రేమ విందు ఏర్పాటు చేశారు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మదనపల్లె ఇందిరమ్మ కూడలికి రంగుల హంగులు

## - సరికొత్త శోభను తీసుకొచ్చిన ఎస్.రెడ్డి సాహెబ్



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని బెంగళూరు బస్టాండ్ ఇందిరమ్మ కూడలి రంగుల హంగులను సంతరించుకుంది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ప్రత్యేక చొరవ తీసుకొని కూడలికి సరికొత్త శోభను తీసుకొచ్చారు.ఈ సందర్భంగా సోమవారం ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర అమోఘమైందన్నారు.చిన్నతనం నుండి తనకు కాంగ్రెస్ పార్టీ అంటే ఎంతో అభిమానమన్నారు.ఇందిరమ్మ కూడలిలో చెత్తచెదారం చేరుకోవడంతో అక్కడ శుభ్రం చేయించి,ఇందిరమ్మ విగ్రహానికి రంగులు వేయించడం జరిగిందన్నారు.దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఎంతో ఉందన్నారు.జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ,పీవీ నరసింహారావు, సోనియా గాంధీ మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ పార్టీ అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ప్రస్తు తం కేంద్రం రాహుల్ గాంధీ, రాష్ట్రంలో వై.యస్ షర్మిల నేతృ త్వంలో పార్టీ బలీయమైన శక్తిగా తయారయిందన్నారు. ఇందుకు 2024 ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు.2029లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రామాలను అల్లర్లు సృష్టిస్తే చర్యలు

## డిఎస్పి ప్రసాద్ రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో సోమవారం మదనపల్లి డిఎస్పి ప్రసాద్ రెడ్డి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముగిసిన తరుణంలో గ్రామాల్లో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు మనస్పర్ధాలతో ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండా ఉండాలని, అవాంఛనీయ ఘటనలు జరగకూడదని ఎటువంటి సమస్యలు ఎదురైనా తమకు సమాచారం అంద జేయాలని, ఇది వరకే సమస్యాత్మక గ్రామాలలో పోలీస్ టికెట్ ఏర్పాటు చేశామని తెలిపారు.గ్రామాలలో ఏ పార్టీకి చెందిన నాయకులైన హద్దులు దాటి ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐ తమ్మిశెట్టి మధు, ఎస్సై తిప్పేస్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హెచ్చరిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం కార్యకర్తల జోలికొస్తే ఖబర్దార్ అని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హెచ్చరించారు. తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకలచెరువు మండలం, బురకాయలకోట పంచాయతీలో సోమవారం టీడీపీ కార్యకర్తలపై వైసిపి మూకల దాడి చేయ డంతో గాయపడి మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అద్యక్షులు శ్రీరామ్ చినబాబు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అదేవిధంగా బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ఇంతకు ముందు ఒక లెక్క,ఇక మీదట ఒక లెక్క అని,టిడిపి నాయకులు, కార్యకర్తలు జోలికి వస్తే ఎవరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదన్నారు.తంబళ్లపల్లెలో వైసీపీ అరాచకాలకు అడ్డుకట్ట వేస్తామని,మూడేళ్ల క్రితం తమ వాహనాలపై రాళ్లు వేసి ధ్వంసం చేశారని, చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా రాళ్ల దాడి చేశా రన్నా రు. ఇందుకు సహకరించిన పోలీసు అధికారులను, ఈ ఘటనలకు బాధ్యులైన వైసిపి నాయకులు, కార్యకర్తలను వదలబోమన్నారు. ఇన్ని దినాలు ఓపికతో ఉన్నామని,ఇక సహించేది లేదని తమ జోలికొస్తే అంతకు అంత చెల్లిస్తామని స్పష్టం చేశారు. శ్రీరామ్ చినబాబుతోపాటు మార్పూరి సుధాకర్ నాయుడు, దొరస్వామి నాయుడు,అరుణ్ తేజ, ప్రణయ్, మహబూబ్ ఖాన్, చేనేత నాయకులు మోడెం నాగరాజు, మౌలా, విజయ కుమార్,రామకృష్ణం రాజు, గోపాల్ రాజు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# షర్మిల మృతితో సింగరాయపల్లిలో విషాదఛాయలు



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని సింగ రాయపల్లి గ్రామంలో పదో తరగతి 502 మార్కులతో పాసైన షర్మిల మృతితో గ్రామంలో విషాదఛాయ నెలకొన్నాయి. వివరాలకు వెళితే షర్మిల తమ అవ్వ గారి ఊరైన పుల్లారెడ్డిపల్లి గ్రామానికి వేసవి కాలం సెలవులకు వెళ్ళింది. అయితే సెలవులు ముగించుకుని ఇంటికి వచ్చే సమయానికి ఆమె ఆనందానికి భగవంతుడు అడ్డ కట్ట వేసి ఆమెను తనవైపు తీసుకున్నాడు. ఈ సంఘటనను భరించలేక మండలంలోని బంధువులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు అందరు కూడా వచ్చి మరణించిన షర్మిలను చూచి కన్నీటిపర్యంతో శోక సంద్రంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం వచ్చి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి యొక్క గుణగణాల గురించి హిందీ పండిట్ విజయ మేడం మాట్లాడుతూ, పాఠశాలలో చక్కని హ్యాండ్ రైటింగ్ క్రమశిక్షణ మంచి ఉన్నత భావాలు కలిగి వినయ విధేయతలతో అందరి మన్నాలను పొందిన ఈ షర్మిలను భగవంతుడు తీసుకపోవటం ఎంతవరకు సమంజసం ఆయనకే తెలియాలని ఆయన తెలిపారు. అలాగే తల్లిదండ్రులు బంధుమిత్రులు అక్క చెల్లెలు అన్నదమ్ములు అందరినీ వదిలి వెళ్ళిపోయావా అమ్మ అని, వచ్చిన ప్రతి ఒక్కరు కన్నీటి పర్యంతం పెట్టుకొని వెళ్లార. అనంతరం పార్థివదేహాన్ని పురవీధుల గుండా ఊరేగింపు చేసుకొని స్మశానస్థలికి చేరుకున్నారు. ఈ కార్యక్రమాలలో బద్వేల్ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు, దైవానందం( చిన్న బాబు సార్) అలాగే రిటైర్డ్ పంచాయతీ రాజ్ సెక్రటరీ ఎస్. అమర్నాథ్, ఓ సూరి భాస్కర్ హెచ్ఎం. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు సింగిల్ విండో అధ్యక్షులు రాజీనామా

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని రాచపల్లి సరస్వతి పల్లి సింగిల్ విండో అధ్యక్షులు సోమవారం తమ పదవులకు రాజీనామా చేశారు వారి రాజీనామా పత్రాలను ఆయా కార్యదర్శులకు అందజేశారు రాజీనామా చేసిన వారిలో రాచపల్లి సింగల్ విండో అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, నల్లగుట్ట పల్లి సింగల్అ విండో ధ్యక్షులు పెద్ద రెడ్డి లు ఉన్నారు.

# మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్పకు ఘనంగా వీడ్కోలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప ను చినీ వ్యాపార కమిటీ నాయకులు, రైతులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైఎస్ఆర్సీపీ ఓటమి చెంది ప్రభుత్వం కోల్పోవడంతో పులివెందుల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా వున్న గోటూరు చిన్నప్ప ఈ నెల 5 వ తేదీన తన చైర్మెన్ పదవికి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని మార్కెట్ యార్డ్ సెక్రటరీ రత్నరాజుకి అందించారు. రెండు పర్యా యాలు చైర్మెన్ గా కొనసాగిన చిన్నప్ప మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ముఖ్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఒప్పించి సూటు లేని చీని విక్రయ కేంద్రం ఏర్పాటు చేయించి ఈ ప్రాంత రైతులకు ఏనలేని ప్రయో జనాలు చేకూర్చారు. మార్కెట్యార్డ్లో పని చేసే ప్రతి ఉద్యోగితో సఖ్యత గా ఉంటూ అందరిలో కలిసి పోయి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. దీనితో చీనీ వ్యాపారులు, రైతులు, సిబ్బంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి శాలువా వేసి ఘనంగా సన్మానించారు. చిన్నప్ప అందరూ తనపై చూపించిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీని వ్యాపారస్తులు, రైతులు, హనుమంతు రెడ్డి, మనోహర్ రెడ్డి, శీను, రమణారెడ్డి, సాదక్,అశ్వర్థరెడ్డి, మార్కెట్యార్డ్ సెక్రటరీ రత్నరాజు, సూపర్వైజర్ రామకృష్ణ, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ ఎన్డీఏ కూటమిలో నూతనంగా కేంద్ర మంత్రులుగా ఎన్నికైన కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ లను సోమవారం ఢిల్లీలో జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నవయసులోనే కేంద్ర మంత్రులుగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భూపేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వేల్పుల గ్రామంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం

సబ్ - యూనిట్ అధికారి:సిద్ధయ్య



వేముల. మేజర్ న్యూస్: వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పుల గ్రామంలో సోమవారం మలేరియా మాసోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లడుతూ దోమ పుట్టుకను నివారించాలి. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి ప్రమాదకరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంది. ముఖ్యంగా దోమల వ్యాప్తిని నివారిస్తే వ్యాధు లకు దూరంగా ఉండవచ్చు, దోమల నివారణకు ప్రతి శుక్రవారము డ్రైడే ఫ్రైడెగా నిర్ధారించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్ళి ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్త చెదరాలను తొలగింపజేయడంతో పాటు మొక్కలు, నీటి కుండీలు, రుబ్బు రోళ్లలో ఉన్న నీటిని నిల్వలను తొలగింపచేసేలా చర్యలు తీసుకుం టున్నారు. దోమ వ్యాప్తి నివారణలో భాగంగా కదలిక లేని నీటి నిల్వలపై దోమలు గుడ్లు పెట్టీ 8 నుండి 10రోజుల లోపు దోమగా రూపాంతరం చెందుతుందని అన్నారు. కార్యక్రమములో సి.హెచ్.ఓ. వీణా కుమారి, అరోగ్య కార్యకర్త నాగేశ్వరీ. ఆశా కార్యకర్త లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# కడపలో మొదటి సారిగా ఎపిఎల్ సీజన్-3 క్రికెట్ మ్యాచ్‌లు



కడప మేజర్ న్యూస్ కడపలో మొట్టమొదటిసారిగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఏర్పాటు చేసిన ఫెడ్‌లైట్స్ కాంతులలో ఈనెల 30 నుంచి జులై 3 వరకు నాలుగు రోజులపాటు ఎన్నడూ లేని విధంగా ఎపిఎల్ (ఆంధ్ర ప్రీమియం లీగ్) సీజన్-3 టి- 20 క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసి యేషన్ అధ్యక్షులు ఎం. భరత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎ. రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఎపిఎల్ సీజన్-3 క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణ, ఏర్పాట్లపై ప్రజాశక్తితో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పలు విషయాలను తెలి పారు. ఎపిఎల్ సీజన్-1, సీజన్-2 మ్యాచ్‌లు గతంలో వైజాగ్‌లో నిర్వహిం చారని చెప్పారు. ఇప్పుడు ఏపిఎల్ సీజన్-3 క్రికెట్ మ్యాచ్‌లను కడప, వైజాగ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎపిఎల్ సీజన్ -3 మ్యాచ్‌ల ప్రారంభ కార్యక్రమం ఈనెల 30న కడప లోని వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఉంటుందన్నారు. ప్రారంభ రోజు ఒక మ్యాచ్ ఉంటుందని వారు తెలిపారు. తరువాత జులై 1,2,3 తేదీలలో మూడు రోజుల పాటు ఒక్కో రోజు రెండు మ్యాచ్‌లు( డే అండ్ నైట్) ఫెడ్ లైట్స్ కాంతులలో ఉంటాయని పేర్కొన్నారు. మొత్తం 7 మ్యాచ్‌లు లీగ్ పద్ధతిలో జరుగుతాయని వారు తెలిపారు. తర్వాత మ్యాచ్‌లు వైజాగ్‌లో ఉంటా యన్నారు. మొత్తం 6 జట్లు పాల్గొంటున్నాయని చెప్పారు. కోస్టల్ రైడర్స్, రాయలసీమ కింగ్స్, ఉత్తరాంధ్ర లయన్స్, బెజవాడ టైగర్స్, గోదావరి టైటాన్స్, వైజాగ్ వారియర్స్ జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని వివరించారు. మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారాన్ని స్టార్ స్పోర్ట్స్ - 1, స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఛానల్లలో వీక్షించవచ్చునన్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లను చేసినట్లు వారు తెలిపారు. కడప నగర, జిల్లా ప్రజలకు, క్రికెట్ అభిమానులకు అందరికీ ఉచిత ప్రవేశం కల్పించామన్నారు. మొట్ట మొదటి సారిగా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన ఫెడ్ లైట్స్ కాంతులలో కడపలోని వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఏపీఎల్ సీజన్ - 3 మ్యాచ్లు నిర్వహించడం ఓ గొప్ప సువర్ణ అవకాశంగా భావిస్తున్నట్లు చెప్పారు. మ్యాచ్‌ల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# జేఈఈ అడ్వాన్సులో మెరిసిన ఆణిముత్యం విష్ణువర్ధన్



రామాపురం మేజర్ న్యూస్: ఆదివారం విడుదల చేసిన 2024 జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో బొందల విష్ణు వర్ధన్ ఆల్ ఇండియా ఓబీసీ కేటగిరిలో 207 వ ర్యాంకు సాధించి తన సత్తా చాటుకున్నారు. బి విష్ణువర్ధన్ అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామం కొత్తపల్లి కు చెందిన బొందల వెంకటరమణ కుమారుడు బొందల విశ్వనాథ్ (టీచర్) సతీమణి బొందల నాగరత్నల చిన్న కుమారుడు విష్ణువర్ధన్ చిన్ననాటి నుంచి తన ప్రతిభను కనపరుస్తూ జేఈఈ సాధించారు విష్ణువర్ధన్ ఒకటో తరగతి నుంచి ఆరవ తరగతి వరకు రాయచోటి రాజు స్కూల్లో ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విజయవాడ చైతన్య హైస్కూల్లో ఇంటర్ నారాయణ కాలేజీలో విద్యనభ్యసించి జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ఆలిండియా బీసీ కేటగిరిలో 207 ర్యాంక్ సాధించి అటు తల్లిదండ్రులను తను చదువు అభ్యసించిన ఉపాధ్యాయులకు ఆనందానికి గురి చేశారు

# ధర్మానికి అధర్మానికి మధ్య జరిగిన ఘట్టమే మహాభారత యజ్ఞం

## ఎమ్మెల్యే రాంప్రసాద్ రెడ్డి

రామాపురం మేజర్ న్యూస్: ధర్మానికి మరియు అధర్మానికి జరిగిన మహా ఘట్టమే మహాభారత యజ్ఞం అని రాయచోటి శాసనసభ్యుడు రాంప్రసాద్ రెడ్డి అన్నారు ఆయన సోమవారం రామాపురం మండలంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మద్దిరేవుల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాభారత యజ్ఞానికి ముఖ్య ఆహ్వానితుడిగా విచ్చేసి పంచ పాండవుల ద్రౌపది విగ్రహాలకు పూజలు నిర్వహించి కొబ్బరి కాయల సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరము వరుసగా మహాభారత యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని మహాభారతాన్ని విన్నా చదివిన ఎంతో పుణ్య కార్యమని ఆయన అభివర్ణించాడు మహాభారతం జరిగే గడ్డ పాడిపంటలతో సుఖశాంతులతో ఎప్పుడు హెచ్చిల్లుతుందని ఆయన అభివర్ణించారు వింటే మహాభారతాన్ని వినాలి తింటే గారెలునే తినాలి అనే నానుడి ఎప్పటినుంచో వస్తున్నదని అంటే మహాభారతం విన్నంతసేపు చదివినంత సేపు మనిషికి విన్నంతసేపు తనివి తీరని ఘట్టమని ఆయన అన్నారు.

# టిడిపి గెలుపుతో రానున్న స్వర్ణ యుగం

## పులి సత్యనారాయణ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ రేపు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆయన చెప్పిన ఆరు గ్యారెంటీలతోపాటు మైనారిటీలకు ఇచ్చిన 7 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కలికిరి క్రాస్ రోడ్డు ధరణి హోటల్ అధినేత పులి సత్యనారాయణ రెడ్డి (50) సోమవారం సాయంత్రం తెలిపారు. ఆయన తన 50వ జన్మదినోత్సవాన్ని ధరణి హోటల్లో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్ర అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని గతంలో 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం మన రాష్ట్ర ప్రజల అదృష్టమని త్వరలో మనకు స్వర్ణయుగం ఆయన పరిపాలనలో వస్తుందని అన్ని కులాలతో పాటు రెడ్డి కులసంక్షేమాన్ని కృషి చేస్తారని సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండల కేంద్రంలో తెలుగు యువత నాయకుడు మధుసూదన్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నట సింహం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాస్ రోడ్ లో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, బాలకృష్ణ అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యేగా బాలకృష్ణ హ్యాట్రిక్ విజయం సాధించడంతో పాటు నటనలో సైతం అద్భుత ప్రతిభ కనబరిచి హ్యాట్రిక్ సినిమా విజయాల బాలకృష్ణ భవిష్యత్తులో సినీ రంగంతో పాటు రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాలయ్య బాబు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో విరజిల్లాలని కార్యకర్తలు కోరుకున్నారు. అదేవిధంగా తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి ఎద్దుల వారి కోట మధుసూదన్ జన్మదిన వేడుకలు సైతం తెలుగు యువత నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సాంబశివ, ప్రధాన కార్యదర్శి శివ, అశోక్ కుమార్, ఐటిడిపి మధు,టైల్స్ శీనా, మల్లేష్, బాలచంద్ర, విశ్వనాథ్, మల్లికార్జున పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు ఒకరు మృతి

చిన్నమండెం మేజర్ న్యూస్ మండల పరిధిలోని వండాడు గ్రామ పంచాయతీ రాయచోటి మదనపల్లి రోడ్డుపై సోమవారం ఉదయం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో గాయాలపాలై వెంకటరమణ 36 మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం ఉదయం రాయచోటి నుండి వండాడివైపు వండాడి వెంకటరమణ ఏపీ04 ఏకే 20 27 నెంబర్ గల ద్విచక్ర వాహనంపై వస్తుండగా మదనపల్లి నుండి రాయచోటి వైపు వెళుతున్న ఏపీ 39 డీజే 61 66 నెంబర్ గల కారు అతివేగంతో రావడం ఎదురుగా వస్తున్న ద్విచక్ర ఢీకొనగా ద్విచక్ర వాహనంలో ఉన్నటువంటి వెంకటరమణకు రక్త గాయాలు కావడంతో అతనిని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి 108 ద్వారా తరలించగా ప్రథమ చికిత్స అనంతరం అతనిని తిరుపతి ఆసుపత్రికి రిఫర్ చేయడంతో వారి బంధువులు ప్రైవేటు వాహనములు తిరుపతికి వెళ్లి సమయంలో భాకరాపేట దాటిన తర్వాత అతనికి ముక్కుల నుండి నోటి నుండి రక్తం కావడంతో శ్వాస రాకపోవడంతో అంబులెన్స్ వారు పరిశీలించి అతను మరణించినాడని తెలియపడంతో వెనుతిరిగి రాయచోటి ఆసుపత్రి యందు మార్చురీలో శవాన్ని పెట్టి అతని భార్య అయినటువంటి కవిత చిన్నమండెం పోల్యూషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు మృతి చెందిన వెంకటరమణకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు అతని భార్య ఫిర్యాదు ద్వారా తెలిపినట్లు పోలీసులు తెలిపారు

# వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు




మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి వాసవి క్లబ్ కు సోమవారం వాసవి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ విచ్చేశారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని వలసపల్లి బోయకొండ ఆర్చ్ ఎదురుగా బస్సు షెల్టర్ ప్రక్కన ఆయన మొక్కలు నాటారు. అనంతరం పుంగనూరు రోడ్డు గల గోశాలకు దాత ఆర్.లక్ష్మీపతి సహకారం తో రూ.3 వేలు ఆవులకు పచ్చిగడ్డి ఇవ్వడం జరిగింది.రామకృష్ణ గోపూజ చేసిన తరువాత కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ, ఆలంబ పింఛను రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వాసవి,వనిత క్లబ్ సేవలు కొనసాగుతున్నాయన్నారు. నిస్వార్థమైన సేవలు అందించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఫ్యామిలీ,ఐఈసీ ఆఫీసర్స్ కె.ఎస్. కృష్ణమూర్తి, వి.వెంకటేష్‌బాబు, గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు, క్యాబినెట్ సెక్రెటరీ ఎస్.పులిరాజా ఆనంద్,క్యాబినెట్ ట్రెజరర్ పి.మహీధర్, జోన్ చైర్మన్ బి.నరేంద్ర కుమార్,డిస్ట్రిక్ ఆఫీసర్స్ సీఎంఆర్ ఇంచార్జ్ ఆర్.లక్ష్మీపతి,మెంబర్షిప్ గ్రోత్ ఎస్.అశోక్ కుమార్ డిస్ట్రిక్ పీఆర్ఓ కూనా ప్రభాకర్ శెట్టి,ఫాస్ట్ ప్రెసిడెంట్స్ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఎ.శ్రీనాథ్,సెక్రెటరీ పి.అమరనాథ్,ట్రెజరర్ పీఆర్ లక్ష్మీదీపక్, వాసవి వనితక్లబ్ ప్రెసిడెంట్ ఎ.జ్యోతి, కొత్తకోట వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ ఎన్.విశాలక్ష్మి,సెక్రెటరీ సుంకు సుబ్బ లక్ష్మమ్మ వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వరదకు మంత్రి పదవి రావాలని దర్గాలో పూజలు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఎమ్మెల్యేగా నంద్యాల వరదరాజుల రెడ్డి 6 సారి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం సత్యసాయి జిల్లాలోని పెనుగొండలో వెలసిన శ్రీ హజరత్ బాబా ఫక్రుద్దీన్ స్వామి దర్గా నందు వరదరాజుల రెడ్డి మంత్రి కావాలని ప్రొద్దుటూరుకు చెందిన టీడీపీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ టప్పా బాషా, గఫార్, వెలవల్లి ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో మల్లెపూల సాగు రైతులు

(మొదటిపేజీ తరువాయి)

సాయంత్రం పూలను తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు నగరానికి తరలి వెళ్తాయి, ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు ఈ మల్లెపూలు తరలి స్తారంటే ఈ ప్రాంతంలో మల్లె పూల పంట సాగు ప్రసిద్దిగాంచింది .అందులో మల్లెపూలు, కనకాంబరాలు సంపంగి (లిల్లీ) పూలను సాగు చేస్తారు ప్రస్తుతం మల్లెపూలు కిలో వంద నుంచిరూ 150 వరకు ధరలు పలుకు తున్నాయి కనకాంబరాలు కిలోరూ 200 నుంచి 250 వరకు ధరలు ఉన్నాయి అలాగే సంపంగి (లిల్లీ)పూలు కిలో 20 నుంచి 50 రూపాయల వరకు మార్కెట్ ధరలు ఉన్నాయి ఈ ధరల వల్ల మల్లె పంట సాగు చేసే రైతులు నష్టాలు చవి చూస్తున్నారు ఈ పంట సాగులో సాగునీరు దగ్గర నుండి పురుగు మందులు ఎరువులు వరకు అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తోంది. అదే సీజన్ లో అయితే మల్లెలు కిలోరూ 400, కనకాంబరాలు కిలో రూ 800 వరకు ధరలు పలికాయి మల్లె పూల పంట సాగునే జీవనాధారంగా చేసుకున్న చిన్న కారు రైతు కుటుంబాలకు ఉద్యానవన శాఖ నుంచి ప్రోత్సాహం కరువు అవుతోంది పంట సాగులో ఉప యోగించే పురుగుమందులు ఎరువులు ఎక్కువ శాతం సబ్సిడీతో అందించాలని



రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ పంట సాగుకు ప్రభుత్వ పరంగా కూడా సహాయం అందించాలని మల్లె పంట సాగు రైతులు కోరుతున్నారు